మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# జనవరి చివరి నాటికి అప్పనపల్లి రెండో వంతెన సిద్ధం..

**విమానాశ్రయానికి గంటలో చేరుకునేందుకు అవకాశం..**

**బ్రిడ్జి పనులను పరిశీలించిన సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్.**



బ్రిడ్జి పనులు పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్

**వనపర్తి ప్రతినిధి(మహబూబ్‌నగర్),నవంబర్ 17 ప్రభాతవార్త:** సమైక్య రాష్ట్రంలో ఒక్క బ్రిడ్జ నిర్మాణానికి 12ఏళ్ల సమయం పట్టిందని ఇప్పుడు అక్కడే సమాంతరంగా నిర్మిస్తున్న రెండో బ్రిడ్జి నిర్మాణం పనులు కేవలం 12 నెలల్లో పూర్తి చేస్తున్నాయని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పునరావస్తు శాఖ మంత్రి డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. వచ్చే ఏడాది జనవరి చివరినాటికి పనులు పూర్తి చేసి ఫిబ్రవరిలో బ్రిడ్జి ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అప్పనపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న రెండో బ్రిడ్జి పనులను ఆయన మున్సిపల్ చైర్మెన్ కేసీ నర్సింహులు, సంబందిత అధికారులతో కలిసి పరిశీలించారు. తెలంగాణకు ముందుకనీసం ఒక్క బ్రిడ్జి కూడా లేకపోవడంతో నిత్యం గంట గంటకోసారి రైల్వే గేటు పడడం వల్ల రాకపోకలకు తీవ్రంగా అంతరాయం ఏర్పడలేదని మంత్రి తెలిపారు. అత్యవసర చికిత్స కోసం హైదరాబాద్ వెళ్ళాలనుకునే వాళ్ల పరిస్థితి దయనీయంగా ఉండేదని గుర్తు చేసుకున్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పనపల్లి బ్రిడ్జి నిర్మాణానికి మరో ఏడాది పడుతుందని సంబందిత అధికారులు తమ దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. అయినా వదలకుండా వెంటపడి కేవలం రెండు నెలల్లో పని పూర్తి చేయించి రాకపోకలకు మార్గం సుగమం చేసినట్లు వెల్లడించారు. ఇప్పుడు అలాంటి దాస్నానం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొని కేవలం ఏడాది టార్గెట్ నిర్దేశించుకొని రెండో బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించినట్లు తెలిపారు. రెండో బ్రిడ్జి అందుబాటులోకీ వచ్చిన తరువాత మహబూబ్‌నగర్ నుండి హైదరాబాద్ వెళ్లేందుకు మొత్తం నాలుగు లైన్ల రహదారి అందుబాటులోకీ వచ్చినట్లు అవుతుందన్నారు. విమానాశ్రయానికి కేవలం గంట వ్యవధిలో ప్రయాణించే వసులు బాటు కలుగుతుందని తెలిపారు. మహబూబ్‌నగర్ పట్టణం నుండి అన్ని వైపులకు చక్కని రహదారులు అందుబాటులోకి రావడం వల్ల రాకపోకలకు ఉన్న ఇబ్బందులని తొలగిపోయాయని మంత్రి తెలిపారు. డిసెంబర్ చివరినాటికి బ్రిడ్జి పనులు మొత్తం పూర్తవుతుండగా రైల్వేశాఖ ఆధ్వర్యంలో నిర్మించాల్సిన స్లాబ్ గడ్డర్లు ఆలస్యం అవ్వడం వల్లే సుమారు ఒక నెలరోజుల సమయం అదనంగా పడుతోందని అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కేసీ నర్సింహులు, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, జాతీయ రహదారుల విభాగం ఈఈ రమేష్ కుమార్, ఏఈ వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ప్రజల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యం...

**జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఊర్కొండ, నవంబర్ 17, ప్రభాతవార్త:**ప్రజల జీవనప్రమాణాల పెంపే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలు రూపొందించి అమలు చేస్తోందని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. ఊర్కొండ మండల పరిధిలోని 11 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి క్రింద మంజూరైన రూ.6.50 లక్షల చెక్కును ఎంపీపీ రాధ అధ్యక్షతన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బాధితుల కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాల అమలులో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందన్నారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పోరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పోరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ మనిషి కాదు... మహాశక్తి అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు ఆకర్షణీయమైన పద్ధతుల్లో ఉపాధ్యాయులు బోధన చేపట్టాలి...

**- రాష్ట్ర విద్యాశాఖ అదనపు డైరెక్టర్ వెంకటనరసమ్మ**



స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ప్రదర్శించిన బోధన అభ్యసన సామాగ్రిని పరిశీలిస్తున్న రాష్ట్ర విద్యాశాఖ అదనపు డైరెక్టర్ వెంకటనరసమ్మ

**కల్వకుర్తి,నవంబర్17, ప్రభాతవార్త:**విద్యార్థులకు ఆకర్షణీయమైన పద్ధతుల్లో ఉపాధ్యాయులు బోధన చేపట్టాలని రాష్ట్ర విద్యాశాఖ అదనపు డైరెక్టర్ వెంకటనరసమ్మ అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు తరగతి గదిలో పాఠ్యాంశానికి తగిన బోధనభ్యాసన సామాగ్రి పరిసరాల్లో దొరికే వస్తువులను సమకూర్చుకొని పాఠ్య ప్రణాళిక ఆధారంగా బోధన చేపట్టాలని ఆమె సూచించారు. గురువారం కల్వకుర్తి, వెల్దండ మండల కేంద్రాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఆమె అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులనుద్దేశించి ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు తరగతి గదిలో విద్యార్థులకు టీఎల్ఎంను ఎప్పుడు నిత్య నూతనంగా ఆకర్షణగా తక్కువ ఖర్చుతో కూడిన పరిసరాల నుంచి ఎక్కువ సామాగ్రి సమకూర్చుకొని ఉపయోగించాలన్నారు. తయారీలో విద్యార్థుల సహకారం తీసుకోవాలన్నారు. తరగతి గదిలో బోధన, అభ్యసన ప్రక్రియలు రెండు పలప్రదం కావడానికి బోదనభ్యాసన సామాగ్రి తప్పక వినియోగించాలన్నారు. పిల్లలు బడి పట్ల ఆసక్తి కలిగి ఆకిర్షతులను చేస్తుందన్నారు. గుండూర్ గ్రామంలోని పాఠశాలలో నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ప్రదర్శించిన బోధన అభ్యసన సామాగ్రిని ఆమె పరిశీలించి ఉపాధ్యాయులను అభినందించారు. జిల్లాలో తొలిమెట్టు విజయవంతంగా నిర్వహిస్తూ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను పకడ్బందిగా అమలు చేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులను ఆమె అభినందించారు. ఆమె వెంట సెక్టోరల్ అధికారి సతీష్‌కుమార్, మండల విద్యాధికారి బాసునాయక్, స్ట్రాంగ్ టీచర్ వెంకటేశ్వరశెట్టి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# తెలంగాణలో ఏర్పడేది.. డబుల్ ఇంజన్ సర్కారే..!

- తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం అన్న కేసీఆర్ ఎనిమిదేళ్లయినా ఊరుకో ఉద్యోగం ఇవ్వలే..?
- నాలుగేళ్లయినా అతీగతీ లేని నిరుద్యోగ భృతి..
- కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి కంపు..
- మోదీ బొమ్మ పెట్టవలసి వస్తుందని ఆయుష్మాన్ భారత్ నిలిపివేత..
- తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి మొత్తం కేంద్ర నిధులతోనే..!
- కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే.



కేంద్ర భారీ శాఖమంత్రి మహేంద్రనాథ్ పాండేను పూలబొకేతో అభినందనలు తెలుపుతున్న బీజేపీ మహిళా నాయకురాలు

**వనపర్తి టౌన్,నవంబర్ 17 ప్రభాతవార్త:** లోక్‌సభ ప్రవాస్ యోజనలో భాగంగా నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గం వనపర్తి జిల్లా కేంద్రం లక్ష్మీకృష్ణ గార్డెన్స్‌లో కొత్త ఓటర్ల సమ్మేళనం జిల్లా అధ్యక్షుడు డా.ఎ.రాజవర్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కొత్త ఓటర్ల సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర భారీ పరిశ్రమలశాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే పాల్గొని మాట్లాడారు. గతంలో దేశంలో మణిపూర్, ఉత్తరాఖాండ్, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, గోవా, అస్సాం, త్రిపుర తదితర రాష్ట్రాల్లో ప్రతి ఎన్నికల్లో కొత్త ప్రభుత్వాలు ఏర్పడేవని, ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో అత్యధిక మెజార్టీతో రెండు, మూడవ పర్యాయాలు కూడా బీజేపీ డబుల్ ఇంజన్ సర్కారు తో అత్యధిక ప్రయోజనం పొందుతున్నారని అన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రూ.533కోట్లు రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగిందని, జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.883కోట్ల 33లక్షల నిధులు, కరోనా మహమ్మారి విపత్తు తో ఉపాధి కోల్పోయాని వీధి వ్యాపారులకు పీఎం స్వనిధి ద్వారా ఎలాంటి బ్యాంకు షరతులు లేకుండా ప్రతి వ్యాపారికి రూ.10ల చొప్పున 12,864 వ్యాపారులకు రూ.12కోట్ల85లక్షలు వీధి వ్యాపారులకు అందజేయడం జరిగిందని తెలిపారు. 320కిమీ జాతీయ రహదారుల నిర్మాణానికి రూ.6100కోట్లు విడుదల చేయడం జరిగిందని దాదాపు 15ఏళ్లుగా కొల్లాపూర్ ప్రజలచిరకాల స్వప్నమైన సోమశీల ,కృష్ణానది బ్రిడ్జి ధ్రాని నరేంద్ర మోదీ సారధ్యంలో రూ.11వేల కోట్లతో అత్యాధునికమైన మోడల్ వంతెన త్వరలో నిర్మాణం కానుందని దీనివల్ల ఆంధ్ర, తెలంగాణ మధ్య 100కిమీ దూరం తగ్గుతుందని, తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా సమస్యలను దూరం చేయడానికి తాజాగా ప్రదాని నరేంద్రమోదీ రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని ప్రారంభించారని దీంతో రైతుల యూరియా కష్టాలు తొలగిపోనున్నాయని తెలిపారు. ప్రధానమంత్రి కిసాన్ నిధిని పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో అమలు చేయకుండా రైతాంగానికి నష్టం కలిగిస్తున్న మమతా బెనర్జీ పై హైకోర్టు హెచ్చరికలతో బెంగాల్‌లో అమలు చేస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలో కూడా కేసీఆర్ ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మంజూరైన నిధులను పక్కదారి పట్టిస్తూ పేదలకు ఇల్లు నిర్మించుకునే అవకాశం లేకుండా చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ప్రపంచంలోనే అతి పెద్దదైన మెడీ కేర్ ఆయుష్మాన్ భారత్ పథకం కింద కుటుంబంలోని ప్రతి వ్యక్తికి



కొత్త ఓటర్ల సమ్మేళనంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి

ఏడాదికి రూ5లక్షల వైద్య సహాయం చేస్తా ఉంటే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయుష్మాన్ భారత్ ను రాష్ట్రంలో అమలు చేయకుండా పేద ప్రజలను వైద్యపరంగా తీవ్ర నష్టానికి గురి చేస్తున్నాడని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏడాదికి పదిలక్షల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేస్తానంటే అపహాస్యం చేసిన కేసీఆర్ సొంత రాష్ట్రంలో మాత్రం అన్ని శాఖల్లో ఉద్యాగాలు భర్తీ చేయక వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నాడని అన్నారు. నీళ్లు నిధులు, నియామకాల పేరిట పోరాడి సాధించిన తెలంగానలో నియామకాలు కేవలం కల్వకుంట్ల కుటుంబానికి మాత్రమే పరిమితమయ్యాయని నీళ్ల కాళేశ్వరం ప్రాజెక్ట దేశంలోనే అత్యంత అవినీతి ప్రాజెక్టుగా తయారైందని నిధులు కేసీఆర్ కుటుంబానికి సన్నిహితులైన బడా వ్యాపారస్తులకు మాత్రమే దోచిపెడుతున్నాడని తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం వస్తుందని ఆశలు రేకెత్తించిన కేసీఆర్ ఉద్యోగ ప్రకటన చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని చదువుకున్న నిరుద్యోగి ప్రతినెల 316 నిరుగ్యోగ బృతి కల్పిస్తానని నాగేళ్లయినా అది అమలు చేయకుండా మల్ల కొత్త నియామకాలు అంటూ తెలంగాణ ప్రజలను అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నాడని విమర్శించారు. తాజాగా మునుగోడు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా నిలిచిన కోమటి రెడ్డిరాజగోపాల్ రెడ్డి ని ఓడించడానికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం, ఎంపీలు, అధికార యంత్రాంగం పూర్తిగా కుమ్మక్కై ఓటుకు రూ.6వేలు పంచినా చావుతప్పి కన్నులుట్టబోయిన చందాన 10వేల మెజార్టీతో గెలిచాడని దీని ద్వారా తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీకి సరైన ప్రత్యామ్నాయం బీజేపీ నే అని తెలంగాణ ప్రజలు



సమావేశానికి హాజరైన బీజేపీ నేతలు

నమ్ముతున్నారని క్షేత్రస్థాయిలో ఇంకా పార్టీని పటిష్టపరిచి రానున్న ఎన్నికల్లో డబుల్ ఇంజన్ సర్కార్ ని ఏర్పరిచి నరేంద్రమోదీ కి కానుకగా ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో జాతీయ ఓబీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బంగారు శృతి, రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి, జిల్లా ఇన్చార్జ్ బోసుపల్లి ప్రతాప్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కన్వీనర్ రాగి రామకృష్ణా రెడ్డి, జాయింట్ కన్వీనర్లు జింకల కృష్ణయ్య, రామకృష్ణా రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి,బి.కృష్ణ, దిలీప్ ఆచారి, గడ్డం కృష్ణా రెడ్డి, ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికారి ప్రతినిధి.బి.శ్రీశైలం, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్ రావు, గద్వాల జిల్లా అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి, జిల్లా ప్రదాన కార్యదర్శులు కె.మాధవ రెడ్డి, ఎ.రామన్‌గౌడ్, కేతూరి బుడ్డన్న, ఉపాధ్యక్షుడు వేమారెడ్డి, బండారు కుమారస్వామి,కోశాధికారి బాశెట్టి శ్రీను, కార్యదర్శులు చెన్నయ్య, పరుశురాం, జిల్లా అధికార ప్రతినిధులు పెద్దిరాజు, బచ్చురాము, బాబురావు, జిల్లా మోర్చ ల అధ్యక్షులు అనుజ్ఞా రెడ్డి, కల్పన, రాఘవేందర్ గౌడ్, గోపి నాయక్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు, కార్యదర్శులు బోయల రాము, సూగూరు రాము, రాయన్న, విజయ్‌కుమార్, తిరుమలేష్, కృష్ణ గౌడ్, మహిళా మోర్చ రాష్ట్ర కార్యదర్శి జ్యోతి రమణ, గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి డికె స్నిగ్ధా రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు జానకి, గద్వాల మున్సిపల్ మాజీ చైర్మెన్ పద్మావతి, కృష్ణవేణి, వనపర్తి జిల్లా ఉపాధ్యాక్షురాలు సుమిత్రమ్మ తదిరులు పాల్గొన్నారు.

# మక్తల్ మున్సిపాలిటీలో వర్గపోరు..

- టీఆర్ఎస్ వర్సెస్ బీజేపీ..
- కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించి బయటకు వెళ్లిన టీఆర్ఎస్ సభ్యులు..
- పోటాపోటీగా విలేకరుల సమావేశం నిర్వహించిన ఇరు పార్టీల కౌన్సిలర్స్..



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

**నారాయణపేట,నవంబర్ 17 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో రోజు రోజుకు ఆధిపత్య పోరుతో అభివృద్ధి కుంటుపడుతుంది. ముఖ్యంగా గురువారం మున్సిపాలిటీ పరిధిలోని పురపాలక సంఘం సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఇట్టి సమావేశాన్ని చైర్‌పర్సన్ పావని అధ్యక్షత వహించగా సభ్యులు హాజరయ్యారు. మొదటగా సమావేశం ప్రారంభం కాగానే సభ్యులకు ఒక ఎజెండా కాపీని అందించారు. అనంతరం ఒక అరగంట సమయం తరువాత మరొక ఎజెండా అంశాలతో కూడిన కరపత్రాన్ని కౌన్సిల్ సభ్యులకు అందించారు. దీనిలో టీఆర్ఎస్ కౌన్సిలర్లు ముఖ్యంగా గత రెండు మూడు రోజుల క్రితం తమ ఇంటికి ఎజెండా అంశాలను పురపాలక కమిషనర్ చైర్మెన్ పది అంశాలతో కూడిన ఎజెండా కాపీ ఇవ్వడం జరిగిందని మరి నేడు ఎందుకు వేరే ఎజెండా కాపీ ఇచ్చారని చైర్మెన్ ను నిలదీశారు. ఇంతలో చైర్మెన్ వర్సెస్ టీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్‌లు ఒక్కకరు గొడవ పడే స్థితికి చేరుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న మున్సిపల్ కమిషనర్ ను కొంత మంది కౌన్సిలర్లు ఇదేంటి అని ప్రశ్నిస్తే కౌన్సిలర్లకు ఏదైతే ఎజెండా కాపీ పంపించాము అదే ఆమోదం తెలపాలని మిగతా దానికి నాకు సంబంధం లేదని తెలిపి వెళ్లిపోయారు. సమావేశాన్ని వాయిదా వేయాలని టీఆర్ఎస్ కౌన్సిలర్లు పట్టుపట్టి అక్కడి నుండి బయటకు వచ్చేసారని అన్నారు. ఏ ఎజెండా అంశాలపై బీజేపీ కౌన్సిలర్లు మెజార్టీ సభ్యులు ఉండడంతో అంశాలను ఆమోదం పొందాయని తీర్మానించారు. దీంతో బయటకు వెళ్లిన టీఆర్ఎస్ కౌన్సిలర్లు కౌన్సిల్లో పెట్టని అంశాలను ఎలా ఎజెండాలో చేరుస్తారని అన్నారు. అనంతరం బీజేపీ కౌన్సిలర్లు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ చైర్మెన్ గా తనకు కొన్ని బాద్యతలు ఉంటాయని విద్యా వ్యవస్థ మెరుగుపరచాలని దండు గ్రామాల్లో విద్యార్థుల అవసరం కొరకు రెండు అదనపు తరగతి గదులు, టాయిలెట్స్ నిర్మించాలని వీటి ఆమోదం కొరకు కౌన్సిల్ ముందు ప్రవేశ పెట్టడం జరిగిందని దీన్ని రాజకీయ కోణంలో టీఆర్ఎస్ నాయకులు వ్యతిరేకించడం సమంజసం కాదని అన్నారు. మొత్తం మీదుట మక్తల్ మున్సిపాలిటీ బీజేపీ వర్సెస్ టీఆర్ఎస్ గా వర్గపోరు నడుస్తుంది. ఏది ఏమైనప్పటికీ మక్తల్ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు కలిసి నడవాలని అభివృద్ధి పథంలో మున్సిపాలిటీ అభివృద్ధి చేయాలని రాజకీయాలు పక్కన పెట్టి అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని వినతి

**దేవరకద్ర,నవంబరు 17 ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి నిరంజన్‌రెడ్డిలను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గ పరిదిలో ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే ఆల కోరారు.ఒకవేల దేవరకద్ర నియోజకవర్గ పరిదిలో ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అలాగే ఫ్యాక్టరీ వల్ల దాదాపు 500 మంది నియోజకవర్గ యువతకు ఉపాధీ అవకాశాలు వస్తాయని ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే ఆల వివరించారు. ఈ విషయాన్ని మంత్రి నిరంజన్‌రెడ్డి దృష్టికి కూడ ఎమ్మెల్యే అల తీసుకెళ్లారు. అలాగే దేవరకద్ర నియోజకవర్గంలో దాదాపు 21 చెక్‌డ్యాంలు నిర్మించుకొన్నామని ఎమ్మెల్యే ఆల ముఖ్యమంత్రికి తెలిపారు. వీటి వల్ల కందూరు, ఊకచెట్టువాగులు సజీవంగా మారాయన్నారు. ఇంకా రెండు వాగులపై కొన్ని చెక్‌డ్యాంలు నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్దంచేశామన్నారు. వాటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎమ్మెల్యే ఆల కోరారు.దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే ఆల తెలిపారు.



ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే ఆల

**మంత్రి హరీష్‌రావును కలసిన ఎమ్మెల్యే ఆల...**

దేవరకద్ర నియోజకవర్గ పరిదిలో కొత్తగా ఏర్పాటైన మూసాపేట, మదనాపూర్, కౌకుంట్ల మండలాలకు 108 అంబులెన్స్‌లను కెటాయించాలని మంత్రి హరీష్‌రావును ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు.

మంత్రి హరీష్‌రావును ఎమ్మెల్యే కలసి ఈ విషయాన్ని వివరించారు. అలాగే కోయిల్ సాగర్ ఎడమ కాలువకు సంబదించి ల్యాండ్ ఆక్వజైషెన్ చెల్లింపులు మంజూరు చేయాలని కూడ ఆయన మంత్రిని కోరారు. అలాగే దేవరకద్రలో అంతరాష్ట్రరహదారిపై నూతనంగా నిర్మిస్తున్న ఫ్లైఓవర్ వంతెన పనులు త్వరగా పూర్తి అయ్యేలా తగు చర్యలు తీససుకోవాలని మంత్రిని కోరారు. దీనికి మంత్రి హరీష్‌రావు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే ఆల తెలిపారు. ఎమ్మెల్యే వెంట దేవరకద్ర మండల టీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కుర్వకెంగూరి శ్రీకాంత్‌యాదవ్,హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్యార్మీ పండుగ వేడుకల్లో పాల్గొన్న మంత్రి

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 17 ప్రభాతవార్త:** పవిత్ర గ్యార్మీ పండుగ సందర్భంగా వనపర్తి పట్టణంలోని రాజనగరం శివారులో మహబూబ్ సాని దర్గా దగ్గర ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్రవ వనపర్తి నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని ఆ దేవుని ప్రార్థించడం జరిగింది. హిందూ ముస్లింలు ఎంతో భక్తి శ్రద్దలతో ప్రార్థించే మహబూబ్‌సాని దర్గా సకల సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, యూసఫ్, దర్గా పీఠధిపతి రహీంబాబా, మాజీ ఎంపీపీ సతీష్ కుమార్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ అలివేల గోపాల్, ఎంపీపీ లు మెగా కృష్ణ నాయక్, షేక్ జహంగీర్, వనపర్తి జిల్లా వక్ఫ్ ఆస్తురక్షణ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, మార్కెట్ డైరెక్టర్ విజయ్, గొర్ల కాపరుల సంఘం అధ్యక్షుడు కురుమూర్తి, టీఆర్ఎస్ నాయకులు పరంజ్యోతి శరవంద, బాలస్వామి రెడ్డి, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.



దర్గా దగ్గర ప్రార్థనలు చేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

**గోదాముల నిర్మాణానికి శంకుస్థాపనలో మంత్రి సింగిరెడ్డి...**



గోదాంల నిర్మాణినికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి

**పెబ్బేరు,నవంబర్ 17 ప్రభాతవార్త:** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయగంఠ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం పెబ్బేరు మండల కేంద్ర సమీపంలో ఉన్న రంగాపూర్ బైపాస్ దగ్గర ప్రాథమిక వ్యవసాయ సహకార పంపతి సంఘం ఆధ్వర్యంలో రెండువేల టన్నుల సామర్థ్యంగల గోదాం నిర్మాణానికి మండల ప్రజా ప్రతినిధులతో కలిసి మంత్రి నిరంజన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. రైతు పండించిన ధాన్యం నిల్వ ఉంచడానికి ఎరువు మందులు నిల్వ ఉంచడానికి గోదాములు ఉపయోగపడుతున్నాయని అన్నారు. వ్యవసాయాన్ని లాబసాటిగా చేసేందుకు దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో రైతు పక్షపాల ప్రభుత్వంగా పని చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రైతాంగానికి పెద్దపీట వేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు జి.కోదండరామిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి, ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి, జడ్పీటీసీ పద్మా వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షుడు వనం రాములు, తోపాటు టీఆర్ఎస్ నాయకులు జి.బుచ్చారెడ్డి, సాయినాథ్, ఎండి ముస్తాక్, అక్కమ్మ, జ్యోతి, భారతి, విందో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత..

**శ్రీరంగాపురం,నవంబర్ 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తాటిపాముల గ్రామానికి చెందిన తెలుగు కొమిరమోని బాలరాజు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని బోయ తైనమోని లక్ష్మయ్య కంటి ఆపరేషన్ చేయించుకున్న విషయాన్ని వారు వనపర్తి జిల్లా మీడియా సెల్ కన్వీనర్ దాడి యోగానంద రెడ్డి దృష్టికి తీసుకురాగా ఆయన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన మంత్రి నిరంజన్ రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో తెలుగు కొమిరమోని చంద్రయ్య కుమారుడు కె.బాలరాజు రూ.50వేలు, తైనమోని లక్ష్మయ్య కు రూ.11వేలను ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేయించి లబ్దిదారులకు గురువారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఆపదలో ఆదుకున్న మంత్రి నిరంజన్ రెడ్డి కి బాదితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.


బాదితులకు చెక్కులు అందజేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

## గిరిజన కుటుంబానికి ఐక్యత చైర్మన్ ఆర్థిక సాయం

**వెల్దండ, నవంబర్ 17, ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని మర్రిగుంత తాండకు చెందిన భాష తీవ్ర అనారోగ్యానికి గురై దురదృవశాత్తు తన కాలును కోల్పోవడం జరిగింది. కుటుంబ పెద్ద దిక్కు అయిన భాష కాలు కోల్పోయి నిస్సాహాయస్థితిలో ఇంట్లోనే ఉంటున్నాడు. కుటుంబ పెద్ద దిక్కు కు అలా కావడంతో కుటుంబ పోషణ భారంగా మారిందనే విషయాన్ని తాండ వాసులు ఐక్యత ఫౌండేషన్ దృష్టికి తీసుకొచ్చారు. గురువారం ఫౌండేషన్ సభ్యులు రమేష్ నాయక్ భాష కుటుంబాన్ని పరామర్శించి ఫౌండేషన్ చైర్మన్ ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. భాష కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసానిచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తులు చందర్, సత్రు, జైపాల్, రాహుల్‌నాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

## ప్రిలీమ్స్ క్వాలీఫయిడ్ యువతకు షూష్, మెటిరియల్స్ పంపిణీ..

**వెల్దండ, నవంబర్ 17, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన 15 మంది యువత ఎస్, కానిస్టేబుల్ ప్రిలీమ్స్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఈవెంట్స్‌కు సన్నద్ధమవుతున్నారు. గురువారం గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు గున్నెళ్ల శ్రీనివాస్ ప్రిలీమ్స్ ఉత్తీర్ణత సాధించిన యువతకు షూష్, మెటిరీయల్స్‌ను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఈవెంట్స్, మెయిన్స్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగాలు పొందాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పర్వతాలుయాదవ్, రాధకిషన్‌గౌడ్, క్రాంతికుమార్, శంకర్, లక్ష్మణ్, రమేష్, రాజశేఖర్, సతీష్‌తో పాటు తదితరులు ఉన్నారు.


యువతకు షూష్, మెటిరియల్స్ పంపిణీ చేస్తున్న దృశ్యం

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**వెల్దండ, నవంబర్ 17, ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన కదారి గణేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని కొట్ర గ్రామ సేవా సమితి అధ్యక్షులు పొనుగోటి రవీందర్‌రావు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని భార్య అశ్వినికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు వెంకటయ్య, తిర్మన్‌దాస్ నాగరాజుగౌడ్, రవీందర్, వీరేందర్‌యాదవ్, వసంతపు రవీందర్‌యాదవ్, రామస్వామి, అశోక్‌గౌడ్, అంజి తదితరులు ఉన్నారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

## గట్టిగ ప్రయత్నించాలి... పట్టు సాధించాలి...

**వెల్దండ, నవంబర్ 17, ప్రభాతవార్త:**కష్టపడనిది ఏది మన ధరికి చేరదని, గట్టిగ ప్రయత్నించి పట్టు సాధించాలని ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మాజీ ఆర్మీ ఉద్యోగి ట్రైనర్ మట్ట చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో 40 మంది యువకులు పోలీస్ ఈవెంట్‌కు శిక్షణ పొందుతున్నారు. పోలీస్ ఈవెంట్స్‌లు ఇబ్బందులు పడవద్దనే ఉద్దేశ్యంతో ఐక్యత ఫౌండేషన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన షూష్, ట్రక్ మెటిరియల్స్‌ను ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి అభ్యర్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత పోలీసులు ఉద్యోగాలు సాధించి శాంతిభద్రతల పర్యవేక్షణ, సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేయాలని యువతకు సూచించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.


యువతకు షూష్, ట్రక్ మెటిరియల్స్ అందజేస్తున్న దృశ్యం

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ సర్పంచ్

**వనపర్తి రూరల్,నవంబర్ 17 ప్రభాతవార్త:** వనపర్తి మండలంలోని పెద్దగూడెం గ్రామంలో బురాన్‌షా వలి దర్గా దగ్గర భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మెంటపల్లి మాజీ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి. ఈకార్యక్రమంలో పెద్దగూడెం గ్రామ సర్పంచ్ కొండన్న పాల్గొన్నారు. కొండన్న మాట్లాడుతూ అన్ని దానముల కన్నా అన్నదానం గొప్పదని అన్నారు. బురాన్ షావలి దర్గా దగ్గర భక్తులకు కొరకు మెంటపల్లి మాజీ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి అన్నదానం చేయడం చాలా సంతోషకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భాస్కర్ గౌడ్, అశోక్ కుమార్, యాదగిరి రెడ్డి, చిరంజీవి, భక్తులు పాల్గొన్నారు.


దర్గా దగ్గర అన్నదానం చేస్తున్న దృశ్యం

# తెరాస ప్రభుత్వంలోనే సబ్బండవర్గాల అభివృద్ధి

### రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**శ్రీరంగాపురం,నవంబర్ 17 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో రంగసముద్రం చెరువులో ఉచిత రొయ్యల పంపిణీ కార్యక్రమం అనంతరం ఇటీవల మరణించి ఆంధ్రప్రభ రిపోర్టర్ శ్రీనివాస్ చిత్రపటానికి నివాళి అర్పించా వారి కుటుంబాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డినిరంజన్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవృత్తులకు ఊపిరి పోసింది కేసీఆర్ ప్రభుత్వమేనని, సమైక్య రాష్ట్రంలో చెరువులు ఎండిపోయి మత్స్యకారులు వలసపోయారని అన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి మిసన్ కాకతీయ పథకం కింద చెరువులు నింపారు. ఉచిత చేప పిల్లలు చెరువుల్లో విడిచి మత్స్యకారులకు ఉచిత ఉపాధి కల్పించారని, తెలంగాణ ప్రభుత్వ నిర్ణయంతో గ్రామీణ ప్రజలకు చేపల రూపంలో అందుబాటులో పౌష్టికాహారం సబ్సిడీ గొర్రె పిల్లలతో గొల్లకురుమలకు ఆర్థిక స్థిరత్వం కల్పిస్తున్నమని అన్నారు. రైతు బంధు, రైతు భీమా, ఉచితంగా 24 గంటల కరెంటు, సాగు నీటి సౌకర్యంతో రైతుల్లో ఆత్మ విశ్వాసం పెరిగిందని అన్నారు. రైతు ఏ కారణం చేత మరణించిన 10 రోజులలో రూ.5లక్షల పరిహారం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, కేసీఆర్ పథకాలు దేశానికి ఆదర్శమయ్యాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఇతర రాష్ట్రాలు పేర్లు మార్చి పథకాలు అమలు చేస్తున్నాయని అన్నారు. ప్రజలకు ఉపాధి అవకాశాలు పెంచడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. వనపర్తి నియోజకవర్గం శ్రీరంగాపురం మండల కేంద్రంలో ప్రభుత్వ ఉచిత చేప పిల్లల పంపిణీ లో భాగంగా రొయ్యల విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, ఎంపీపీ ఆర్.గాయిత్రి పృధ్వీరాజ్, జడ్పీటీసీ రాజేంద్ర ప్రసాద్ యాదవ్, మండలంలోని గ్రామాల సర్పంచులు వినిరాణి కురుమయ్య, సత్యం యాదవ్, నిర్మల రాధాకృష్ణ, వెంకటేశ్వర్ రెడ్డి, మంజుల రాజవర్దన్ రెడ్డి, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు గౌడ్ నాయక్, వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీలు నాగమణి, పర్వతాలు, పార్వతమ్మ వెంకటయ్య నాయుడు, శ్రీరంగాపూర్ ఉపసర్పంచ్ చీర్ల శివసాగర్, మండల అధ్యక్షుడు ఆర్.వెంకటస్వామి, గ్రామ అధ్యక్షుడు మహేష్ గౌడ్, కోఆప్షన్ ఆరిఫ్, తెరాస నాయకులు నరేష్ నాయుడు, గుంటి కృష్ణయ్య, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.


రంగసముద్రం చెరువులో రొయ్యలు వదులుతున్న మంత్రి


రిపోర్టర్ శ్రీనివాస్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

# మహిళల ఆర్థిక బలోపేతమే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం...

### -మహిళా సమాఖ్య ద్వారా రూ.15కోట్ల రుణాల పంపిణీ...

**వెల్దండ, నవంబర్ 17, ప్రభాతవార్త:** మహిళల ఆర్థిక బలోపేతమే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలు అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని ఎవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అధ్యక్షతన మండల పరిధిలోని 191 మహిళా సంఘాల సభ్యులకు మంజూరైన రూ.15కోట్ల రుణాల చెక్కును గురువారం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, డీఆర్‌డీఓ పీడీ నర్సింగ్‌రావుతో కలిసి మహిళలకు అందించారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి టీఆర్ఎస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని, వారి బలోపేతమే టీఆర్ఎస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. మహిళ భద్రత నుంచి మొదలుకొని ఆర్థిక బలోపేతం వరకు అన్ని రంగాల్లో వారికి వెన్నెంటే ప్రభుత్వం ఉందని, అనేక ప్రోత్సాహకాలు అందిస్తూ వారిని ముందంజలో నిలబెట్టడానికి సీఎం కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని, దేశంలో ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టి దిగ్విజయంగా అమలు పరుస్తున్నారన్నారు. మహిళలు సాధికారిత సాధించేందుకు అనేకమైన ప్రణాళికలను ప్రభుత్వం ప్రవేశపెడుతుందన్నారు. మహిళల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ విజితారెడ్డి, ఎంపీపీ విజయజైపాల్‌నాయక్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, వైస్ ఎంపీపీ శాంతి గోపాల్‌నాయక్, తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ మోహన్‌లాల్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ భాస్కర్‌రావు, ఎంపీటీసీలు మోతిలాల్‌నాయక్, గుత్తి వెంకటయ్య, చక్రవర్తిగౌడ్, అడిషనల్ డీఆర్‌డీఓ లక్ష్మినారాయణ, ఏపీఎం రాములునాయక్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భారతమ్మ, మేనేజర్లు విఠల్, రాములు నాయక్, సర్పంచ్‌లు గోరటి శ్రీనివాస్, రామకృష్ణ, కుమార్, శ్రీనునాయక్, పత్యనాయక్, నాయకులు జంగయ్యయాదవ్, నర్సింహ్మా ముదిరాజ్, వెంకటయ్య, కాలే వెంకటేష్, రాజశేఖర్, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, మహిళా సమాఖ్య సభ్యులు, నాయకులతో పాటు తదితరులు ఉన్నారు.


మహిళా రుణాల చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

**సమాచారమెందుకివ్వరు....**

**-ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి**

మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్సీ అయిన నాకు ఎందుకు సమాచారమివ్వడం లేదని కసిరెడ్డి నారాయణరెడ్డి అధికారులను ప్రశ్నించారు. గతంలో కూడా ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టినప్పుడు సమాచారమివ్వకపోతే ఎందుకు సమాచారమివ్వడం లేదని అధికారులను ప్రశ్నించిన ఇప్పటి వరకు అధికారుల్లో ఎలాంటి చలనం లేదన్నారు. ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృతమైతే అధికారులపై చర్యలు ఉంటాయని ఘాటుగా సూచించారు.

# ఒక పుస్తకం వేయి మెదడులను కదిలిస్తుంది..

**వనపర్తి టౌన్,నవంబర్ 17 ప్రభాతవార్త:** ఒక పుస్తకం వేయి మెదడులను కదిలిస్తుందని, ప్రతి ఒక్కరు ఒక్కరు పఠనం చేసి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని వనపర్తి జిల్లా పౌర సంబంధాల అధికారి ఎంఏ రషీద్ సూచించారు. గురువారం వనపర్తి పట్టణంలోని జిల్లా గ్రంధాలయంలో 55వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా జిల్లా గ్రంధాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమంలో డీపీఆర్ఓ ముఖ్య అతిథిగా హాజరై పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రంధాల ఏర్పాటుకు కృషి చేస్తుందని, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాల ఉద్యోగాల నోటిఫికేషన్లను జారీ చేసిందని ఆయన తెలిపారు. ఉద్యోగ ప్రయత్నంలో భాగంగా నిరుద్యోగ యువత ఎక్కువగా గ్రంధాలయాలలో సంబందిత పుస్తకాలను చదివి, పరీక్షలలో సత్ఫలితాలను సాధిస్తున్నారని ఆయన తెలిపారు. ఉద్యోగ ప్రయత్నంలో ఉన్న అభ్యర్థులకు ఉపయోగకరంగా ఉండేలా వివిధ సబ్జెక్టుల్లో ఎక్కువ మంది అభ్యర్థులు ఒకేసారి చదువకునే విధంగా పుస్తకాలను గ్రంధాలయంలో అందుబాటులో ఉండేలా కృషి చేయాలని ఆయన సూచించారు. గ్రంధాలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి ఉదారతను చాటుకోవాలని, నిరుపేద విద్యార్థులకు గ్రంధాలయం ఒక వరం అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు తమ విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ అధికారి శ్రీనివాస్, తెలుగు పండిట్ దానయ్య, వెంకటేశ్వరమ్మ, చైతన్య, చెన్నయ్య, పీఈటీ రంగస్వామి, గ్రంధాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


పుస్తకాల ప్రదర్శనను ప్రారంభిస్తున్న డీపీఆర్ఓ రషీద్

# వాల్మీకి బోయ రిలే నిరాహార దీక్షలు ప్రారంభం..

### మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి

**నారాయణపేట ప్రతినిధి,నవంబర్ 17 ప్రభాతవార్త:** వాల్మీకి బోయ రాష్ట్ర ఐక్య కార్యచరణ కమిటీ పిలుపుమేరకు ఈనెల 15 నుండి రిలే నిరాహార దీక్షలు నారాయణపేట జిల్లా కేంద్రం ధర్నా చౌక్ దగ్గర రిలే నిరాహార దీక్ష ప్రారంభించడం జరిగింది. ఈ దీక్ష నేటికీ 3వ రోజు కొనసాగుతున్న సందర్భంగా గురువారం శుక్రవారం మక్తల్ మండలం వాల్మీకి సోదరులు దీక్షలో పాల్గొన్నారు. దీక్షకు మద్దతుగా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, కాంగ్రెస్ పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు వాకిటి శ్రీహరి పాల్గొని మద్దతు తెలిపారు. వాల్మీకి సోదరులు చాలా సంవత్సరాల నుండి ఎస్టీ సాధన కొరకు పోరాటం చేస్తున్నారు. నేటి ప్రభుత్వాలు ఎస్టీ జాబితా పై వారికి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వాల్మీకి బోయల పక్షాన డిమాండ్ చేయడం జరిగింది. వాల్మీకి సోదరులు ఎస్టీ సాధన కొరకు ఉద్యమంలో భాగంగా తన యొక్క సహాయ సహకారాలు వాల్మీకి బంధుమిత్రులకు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. దీక్షకు మద్దతు తెలిపిన వాకిటి శ్రీహరి వాల్మీకి సోదరులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం మండల అధ్యక్షుడు ఎ.రవి కుమార్, నారాయణపేట మండల అధ్యక్షుడు లక్ష్మన్న, లొట్టి శ్రీను, శరణప్ప, శ్రీనివాసులు, అంజి సూర్య, బి.నరసింహ, శ్రీనివాసులు,మాజీ కౌన్సిలర్ రమేష్, డ్రైవర్ అంజి, హుస్సేన్, నందు, సైకిల్ రాములు, బోయినిపల్లి బోయ బుగ్గేష్, తిరుపతయ్య గుడిగండ్ల, కూసూరు రాజు, శివ, నారాయణ, జోలు ఆంజనేయులు, నరేష్, బాలకృష్ణ, జి.నరేష్, సి.నరసింహ, ఎ.నరసింహ, విజయ్, కావలి రాజేందర్, ఓబులేష్, పాల్గొన్నారు.


దీక్ష లో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి

# వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి..

**వనపర్తి టౌన్,నవంబర్ 17 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో గురువారం 8వ రోజు వాల్మీకి ధర్నాలో మహిళలు, పెబ్బేరు మండల మహిళా సమాఖ్య మాజీ అధ్యక్షురాలు కావలి భాగ్యమ్మ, వనపర్తి మండల మహిళా సమాఖ్య మాజీ అధ్యక్షురాలు పెద్ద ముక్కుల రేణుక, లక్ష్మీ, పెద్దముక్కుల అనురాధ, పెద్దముక్కుల సరిత, భారతి, వాల్మీకి ఐక్య కార్యచరణ కమిటీ రాష్ట్ర నాయకులు రామ్మూర్తి నాయుడు, వేణుగోపాల్ నాయుడు, నీలస్వామి, పెద్దముక్కుల రవి కుమార్, ఉమ్మల్ల రాములు, దేవన్న నాయుడు, రఘుపతి నాయుడు, దశరథ నాయు డు, సుల్తాన్, ఎంపీటీసీ ఏదుల బాలస్వామి, గట్టయ్య నాయుడు, పాన్‌గల్ మండల వాల్మీకి నాయకులు పాల్గొన్నారు. గురువారం దీక్షలో కూర్చున్న వారికి కో ఆపరేటివ్ కన్స్యూమర్ ఫెడరేషన్ చైర్మెన్ గట్టు తిమ్మప్ప నాయుడు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు.


వాల్మీకి దీక్షలో పాల్గొన్న మహిళలు

## జిల్లా అదనపు కలెక్టర్ ను కలిసిన సర్పంచులు..


నూతన కలెక్టర్ ను కలిసి సర్పంచుల సంఘం నాయకులు

**ఇటిక్యాల,నవంబర్ 17 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా లోకల్ బాడీ నూతన అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ ను గురువారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యలయంలో సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్మలింగా రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంత్ రెడ్డి, ధర్మవరం సర్పంచ్ మధు నాయుడు, ఉత్తనూర్ సర్పంచ్ సుదర్శనమ్మ తనయుడు రామచంద్రారెడ్డి కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలు వారి దృష్టికీ తీసుకెళ్లి జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన సర్పంచులకు బిల్లులు రాక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నామని వెంటనే స్పందించి సర్పంచులకు పెండింగ్ బిల్లులు మంజూరు చేయించాలని జిల్లా అదనపు నూతన కలెక్టర్ ను సర్పంచుల సంఘం తరుపున కోరారు.

## కంచారవుపల్లి తాండాలో డ్రైనేజీ పనులకు పూజ..


డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న ప్రజా ప్రతినిధులు

**పెబ్బేరు,నవంబర్ 17 ప్రభాతవార్త:** మండలంలోని కంచిరావుపల్లి తాండాలో గురువారం ఎమ్మెల్యే ఫండ్స్ నుంచి రూ.5లక్షలు, ఎంపీపీ ఫండ్స్ నుంచి రూ.3లక్షలతో మొత్తం రూ.8లక్షలు నిధులతో డ్రైనేజీ మరమ్మత్తు పనులకు ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి, జడ్పీటీసీ పెద్దింటి పద్మా వెంకటేష్, సర్పంచ్ గోపెమ్మ, ఎంపీటీసీ రాధ యాదగిరి లు భూమి పూజ చేశారు. తాండాలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు అభివృద్ధి తోడ్పడుతున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు లాలూ నాయక్, పంచాయితీ సెక్రటరీ రూప, గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## దేవరకద్రలో ఘనంగా గ్యార్మీ వేడుకలు

**దేవరకద్ర,నవంబరు 17 ప్రభాతవార్త:** దేవరకద్రలో గురువారం స్థానిక ముస్లింసోదరులు గ్యార్మీ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది దేవరకద్రలోని జామెమజీద్‌లో గ్యార్మీ నెలలో గ్యార్మీ వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగాను ఈ ఏడాది కూడ ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జీపుపై గ్యార్మీజెండా పురవీధుల గూండా ఊరేగించారు. సన్నాయి వాయిద్యాలు,ముస్లింసోదరులు హల్‌ఖా ఆలపిస్తుండగా ఈ ఊరేగింపు ముందుకు కదిలింది. అనంతరం మజీద్‌లో ప్రత్యేక ఫాతెహా,అన్నదాన కార్యక్రమాలను సాంప్రదాయరీతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లింసోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


దేవరకద్రలో గ్యార్మీజెండా ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

## సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం...

**కల్వకుర్తి, నవంబర్ 17, ప్రభాతవార్త:**మహబూబ్‌నగర్ పట్టణంలో రేణుక అనే మహిళా అనారోగ్యంతో బాధపడుతూ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నది. రేణుక పరిశీలించిన వైద్యులు రక్తం చాలా తక్కువగా ఉందని, త్వరగా రక్తం ఎక్కించాలని కుటుంబ సభ్యులకు సూచించారు. ఓ పాజిటివ్ రక్తం కావాలనే విషయాన్ని సహాయ ఫౌండేషన్ వ్యవస్థపక అధ్యక్షులు టంకరి శివప్రసాద్‌యాదవ్ తెలుసుకొని మావనతా ధృక్పథంతో స్పందించి ఓ పాజిటివ్ దాత వర్ధ గణేష్‌తో రక్తం అందించి రేణుక ప్రాణాలను కాపాడారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నరహరి, సల్మాన్, రవీంద్రాచారి, శివ తదితరులు ఉన్నారు.


రక్తదానం చేస్తున్న దాత వర్ధ గణేష్

## పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న సీఎం సహాయ నిధి

**కల్వకుర్తి, నవంబర్ 24, ప్రభాతవార్త:**అనారోగ్య రీత్య మెరుగైన వైద్యం పొందలేని వారికి సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందని ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన శ్రీలతకు మంజూరైన రూ.15వేలు, పంజుగుల గ్రామానికి చెందిన రేణుకకు మంజూరైన రూ.17,500 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎంపీ రాములు క్యాంప్ ఆఫీస్‌లో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అపన్నహస్తంలా నిలిచిందన్నారు. వైద్యం పొంది ఆర్థిక ఇబ్బందులు కలుగకుండా పేద వారికి సీఎం సహాయ నిధి ఎంతో పారదర్శకంగా టీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి జెడ్పీటీసీ పోతుగంటి భరత్‌ప్రసాద్, టీఆర్ఎస్వీ కల్వకుర్తి అధ్యక్షులు దారమోని గణేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎంపీ పోతుగంటి రాములు

## విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేత...

**వెల్దండ, నవంబర్ 17, ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని కొట్ర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం వాసవీక్లబ్, వాసవీ సిల్వర్ స్టార్ క్లబ్‌ల ఆధ్వర్యంలో అఫిషియల్ విజిట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిల్వర్ స్టార్ క్లబ్ గవర్నర్ కల్వ హరికృష్ణ పాల్గొని విద్యార్థులకు ఉపాధ్యాయులతో కలిసి నోట్ పుస్తకాలతో పాటు క్రీడా సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ సేవా సంస్థల్లో అగ్రగామీగా వాసవీక్లబ్ నిలిచిందన్నారు. సామాజిక వర్గాలకు సేవలందించడమే వాసవీక్లబ్ లక్ష్యమని, రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో ఇరువెంటి రమేష్, పోల విజయ్‌కుమార్, భరత్, పోల సిద్ధార్థ, పూరి రమేష్, జూలూరి గీతరాణి, నాగరాజు, నారాయణ, ఆంజనేయులు, కృష్ణయ్య, రాజుతో పాటు తదితరులు ఉన్నారు.


నోటు పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

## గ్రామస్తులు ఈజీఎస్ పనులను సద్వినియోగం చేసుకోవాలి

**ఉప్పునుంతల, నవంబర్ 17, ప్రభాతవార్త:**ప్రభుత్వ పథకాలను ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ లక్ష్మణ్‌రావు సూచించారు. గురువారం మండలంలోని పెనిమెళ్ల, పూర్యతాండలో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టబోయే పనుల ఎంపిక ప్రణాళికపై గ్రామ సర్పంచ్ కట్ట వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభకు ఎంపీడీఓ లక్ష్మణ్‌రావు హాజరై మాట్లాడారు. రైతులకు, ప్రజలకు ఉపయోగపడే పనులను ఎంపిక చేసుకొని జాబ్ కార్డు కలిగిన ప్రతి కూలికి 100 రోజులు పని కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం నర్సరీలను పరిశీలించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి నారాయణ,ఈజీఎస్ ఎపీఓ సుదర్శన్‌గౌడ్, ఉప సర్పంచ్ స్వాతి, అశోక్‌గౌడ్, టీఏ అసిస్టెంట్ సింగోటం, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న ఎంపీడీఓ లక్ష్మణ్‌రావు

## వేరుశనగ పంటను పరిశీలించిన వ్యవసాయ విస్తీర్ణాధికారి

**ఉప్పునుంతల, నవంబర్ 17, ప్రభాతవార్త:**మండలంలోని వెల్టూర్ క్లస్టర్ పరిధిలోని కొరటికల్లులో గురువారం వ్యవసాయ విస్తీర్ణాధికారి భరత్‌కుమార్ వేరుశన పంటను పరిశీలించారు. యాసంగిలో సెప్టెంబర్ నుంచి ఈ నెల 20వ తేదీ వరకు వేరుశనగ విత్తనాలు విత్తేందుకు అనుకూలంగా ఉంటుందని, విత్తనాలు విత్తుకునే సమయంలో ఒక కిలో విత్తనానికి గ్రాము టేబు కోనోజోల్‌తో విత్తనశుద్ధి చేసుకున్నట్లు అయితే మొదటి దశలో నేల నుంచి వ్యాపించే తెగుళ్లను అరికట్టవచ్చునన్నారు. అలాగే ప్రస్తుతం వేరుశనగ పంటను పొగాకు లద్దె పురుగు ఆశించినట్లు గుర్తించడం జరిగిందని, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలనపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులు లక్ష్మయ్య, సైదులు, సుమన్, మల్లయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.



## వల్లూరులో ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధం..

**ఇటిక్యాల,నవంబర్ 17 ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధమైన సంఘటన మండల పిధిలోని వల్లూరు గ్రామంలో గురువారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. గ్రామస్థుల సమాచారం మేరకు బీసీ కాలనీలో గుడిసెలో నివాసంతో చిన్న కిరాణం కొట్టు నడుపుకుంటున్న చిన్న కురుమమ్మకు చెందిన గుడిసెలో ప్రమాదవశాత్తు సిలిండర్ పేలిపోవడం వలన గుడిసెకు పూర్తిగా మంటలు ఎగిసిపడడం వల్ల కాలిబూడియిందని గ్రామస్థులు తెలిపారు. గుడిసెలో ఉన్న వస్తులు ఫ్రిడ్జ్, బట్టలు, రూ.15వేల నగదు, బియ్యం, ఇతర వస్తువులు సుమారు రూ.1లక్ష ఆస్థి నష్టం జరిగి ఉంటుందని గ్రామస్థులు తెలిపారు. చిన్న కిరాణం కొట్టు నడుపుకుంటూ ఉంటున్న మహిళకు, గుడిసె కాలిపోయిన సమయంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని జీవనాధారం కోల్పోయిందని స్థానిక ఎమ్మెల్యే, అధికారులు బాద్యత మహిళా కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు. అంతేకాక జరిగిన విషయాన్ని పోలీసు శాఖకు, రెవెన్యూ అధికారులకు గ్రామస్థులు వివరించారు.

## అండగా ఉంటా... అధైర్యపడకంటి

**ఉప్పునుంతల, నవంబర్ 17, ప్రభాతవార్త:** ఆపద సమయంలో బాధితులకు అండగా నిలుస్తానని, సమాచారమిస్తే తక్షణమే వస్తానని బాధితులకు భరోసా కల్పిస్తున్నారు బీజేపీ నాయకులు శ్రీకాంత్ భీమా. గురువారం మండల కేంద్రమైన ఉప్పునుంతలకు చెందిన వారు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని అచ్చంపేట బీజేపీ నాయకులు శ్రీకాంత్ భీమా గురువారం పరార్శించి మెరుగైన వైద్యం అందించేందుకు తమ వంతు సహకారం అందిస్తానని ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా ఇటీవల మృతి చెందిన బాల్‌రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు మండల అధ్యక్షులు రమేష్, జిల్లా కార్యదర్శి శ్రీనునాయక్, మండల ప్రధాన కార్యదర్శులు మహేష్, బ్రహ్మచారి, మండల ఉపాధ్యక్షులు ఎల్లయ్య, కార్యకర్తలు బాలు, రవితేజ, శేఖర్, శ్రీను, పరమేష్, జైపాల్, కుర్మయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి, నవంబర్ 17, ప్రభాతవార్త:**కల్వకుర్తి మండలం కుర్మిద్ధ గ్రామానికి చెందిన వృద్ధుడు సంటి కోటయ్య ఇటీవల మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని ఐక్యత ఫౌండేషన్ సభ్యులు గురువారం పరామర్శించి మృతుని కుటుంబానికి ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని ఫౌండేషన్ సభ్యులు అందించారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తులు బాలరాజు, రవి, రాజు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు హసన్, షఫీ తదితరులు ఉన్నారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

# అలరించిన భగవద్గీత కంఠస్త పోటీలు..

**మక్తల్,నవంబర్ 17 ప్రభాతవార్త:** స్థానిక మక్తల్ పట్టణంలోని శ్రీ సత్యసాయి మందిరంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గీజా జయంతి సందర్భంగా ప్రఖండ స్థాయిలో నిర్వహించిన భగవద్గీత కంఠస్థ పోటీలలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి శ్రీకృష్ణుని చిత్రపటం భగవద్గీత గ్రంధానికి పూజ కార్యక్రమం నిర్వహించి, పోటీలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు గుద్దేటి చంద్రయ్య పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవద్గీత ప్రపంచ మానవాళికి పూజనీయమని, విద్యార్థులు చిన్ననాటి నుండే భగవద్గీత శ్లోకాలను పటిష్టడం వల్ల ఆధ్యాత్మిక చింతన, సత్ప్రవర్తన, క్రమశిక్షణ, దైవభక్తి, నైతిక విలువలు పెంపొందుతాయని సూచించారు. అనంతరం వివిధ స్థాయిలో విద్యార్థులకు భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించడం జరిగింది. వివిధ స్థాయిలో నిర్వహించిన పోటీలలో విద్యార్థులు గెలుపొంది జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. శిశు స్థాయి విభాగంలో కావ్యశ్రీ శ్రీసరస్వతీ శిశు మందిర్ విద్యార్థిని ప్రథమ స్థానంలో, ఉమామహేశ్వరి శ్రీసరస్వతీ శిశు మందిర్ విద్యార్థిని ద్వితీయ స్థానంలో, కావ్యశ్రీ నోబుల్ టాలెంట్ పాఠశాల విద్యార్థిని తృతీయ స్థానంలో గెలుపొందారు. ప్రాథమిక స్థాయిలో కావ్యశ్రీ శిశు మందిర్ విద్యార్థిని ప్రథమ స్థానంలో, కృష్ణసాంగి సాయి జ్యోతి పాఠశాల విద్యార్థిని ద్వితీయ స్థానంలో, భార్గవి శ్రీసర్వతీ శిశు మందిర్ విద్యార్థిని తృతీయ స్థానంలో గెలుపొందారు. మాధ్యమిక స్థాయిలో నిచల శ్రీ సరస్వతీ శిశు మందిర్ ప్రథమ స్థానం, అశ్విని శ్రీసరస్వతీశిశు మందిర్ ద్వితీయ స్థానం, మహాలక్ష్మీ దయానంద్ విద్యామందిర్ తృతీయ స్థానంలో గెలుపొందారు. ఉన్నత స్థాయిలో బి.చెన్న బసవ భారతీయ విద్యానికేతన్ పాఠశాల ప్రథమస్థానం, జి.కావేరి దయానంద్ విద్యామందిర్ ద్వితీయ స్థానం, కె.శ్రీదీప భారతీయ విద్యానికేతన్ పాఠశాల తృతీయ స్థానంలో గెలుపొందారు. కళాశాల స్థాయి శరన్ కుమార్ ప్రథమ స్థానంలో గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులందరు ఈనెల 20వ తేదీన పాలమూరు జిల్లా కేంద్రంలో శివశక్తి నగర్‌లో గల విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో జరిగే జిల్లా స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీల్లో పాల్గొంటారు. గెలుపొందిన విద్యార్థులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ భాస్కర్ సాయిరాం, విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా సహకరా కార్యదర్శి వి.భీమ్ రెడ్డి, ప్రఖండ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, మండల అధ్యక్షుడు మా ద్వార్ ఆశప్ప, కార్యదర్శి మల్లికార్జున్, నగర అధ్యక్షులు వాకిటి భీమన్న, మోనప్పాచారి, బజరంగ్‌దళ్ జిల్లా సహ ప్రముఖులు భాస్కర్ రెడ్డి, వాకిటి రమేష్, మండల అధ్యక్షుడు భీమేష్, కావలి రాజు, శివారెడ్డి, న్యాయ నిర్ణేతలుగా విశ్రాంత జీహెచ్ఎం రాఘవేంద్ర రావు, కర్ని జగదీష్, కిష్టయ్య గౌడన, సుజాత, విద్యావతి, విష్ణుమూర్తి, కాలేశ్వర్, ప్రతాప్ రెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కురుమయ్య, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.


భగవద్గీత కంఠస్థ పోటీలలో పాల్గొన్న విద్యార్థులు

# రైతును లక్షాధికారి చేయడమే ప్రభుత్వ లక్ష్యం...

**-దళారులను నమ్మి మోసపోవద్దు -వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**కల్వకుర్తి, నవంబర్ 17, ప్రభాతవార్త:**రైతులు అహర్నిశలు కష్టపడి పంట చేతికి వచ్చిన సమయంలో దళారుల మాట నమ్మి మోసపోవద్దని, ప్రతి రైతును లక్షాధికారి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవలు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్ల కొనుగోలును ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కల్వకుర్తి మండలం ఎల్లికట్ట, వెంకటాపూర్ గ్రామాల్లో పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్‌కు రైతు కష్టాలు తెలిసిన వ్యక్తిగా, రాష్ట్రంలో రైతు బలోపేతం దిశగా ఎన్నో సంస్కరణలు చేపట్టి వారు పరిపుష్టిగా అభివృద్ధి చెందేందుకు కృష్ణా, గోదావరిని అనుసంధానం చేసి సాగునీటి కాల్వల ద్వారా కోటి ఎకరాలకు నీరందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. అప్పుల ఊభిలో రైతులు చిక్కుకోకుండా దేశంలో మొట్ట మొదటిసారిగా రైతుబంధు పథకం కల్పించి ఎకరాకు రూ.5వేల పంట సహాయం అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రైతు కోరిక మేరకు సింగిల్‌విండో కార్యాలయంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సంవత్సరం రెట్టింపు కొనుగోలు చేస్తామన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంలో వరిని విక్రయించి రైతులు లబ్ధి పొందాలని వారు కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ రాజవర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాకేష్‌శర్మ, సర్పంచ్ రమాదేవి, ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, ఏఈఓ కీర్తి, రైతులు భూపాల్‌రెడ్డి, రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, హుస్సేన్, లింగారెడ్డి, వెంకటాపూర్ సర్పంచ్ జూలూరు వెంకటేశ్వర్లు, రైతులు రమేష్‌నాయక్, మోహన్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, పాండురంగారెడ్డి జైపాల్‌రెడ్డి, నిరంజన్, యాదయ్య, సైదులు, ఇస్తారి, ఐలెన్, టీఆర్ఎస్ నాయకులు, రైతులు తదితరులు ఉన్నారు.


వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవ

# సంపూర్ణ ఆరోగ్యానికి మించిన సంపద లేదు: జిల్లా పరిషత్‌చైర్మెన్ లోకనాథ్ రెడ్డి

**వనపర్తి టౌన్,నవంబర్ 17 ప్రభాతవార్త:** ప్రతి మనిషికి సంపూర్ణ ఆరోగ్యానికి మించిన సంపద లేదని జిల్లా పరిషత్ చైర్మెన్ లోకనాథ్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్ లో నిర్వహించిన ఎమ్ఎస్ఆర్ ఫిజియోథెరపీ క్లినిక్ 3 వసంతాల వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో ఆసుపత్రి మెట్లు, కోర్టు మెట్లు ఎక్కని వారు ఎంతో అదృష్టవంతులు అని అన్నారు. ఎన్నో రకాల ఆపరేషన్ లకు కూడా తక్కువగానీ రోగం ఫిజియోథెరపి వైద్యం ద్వారా నయం అవుతున్నాయని అన్నారు. గత 3ఏళ్లుగా జిల్లా వాసులకు ఎమ్ఎస్ఆర్ ఫిజియోథెరపి వైద్యం అందిస్తున్న డా.రమేష్ సేవలు ఎంతో బాగున్నాయని కొనియాడారు. అంతుకు ముందు అలంపూర్ సీఐ సూర్య నాయక్ మాట్లాడుతూ ఫిజియోథెరపి వైద్యం ద్వారా తనకు ఉన్న చిన్న చిన్న సమస్యలను సులువుగా నయం చేసుకోగలిగానని డా.రమేష్ ఎంతో నైపుణ్యంతో వైద్యం అందించడం దగ్గరుండి చూశానని ఆయన అన్నారు. డబ్బులకు ఆశపడకుండా రోగులకు ఉత్తమమైన వైద్యం అందించే ప్రతి డాక్టర్ దేవుడితో సమానం అని అన్నారు. అనంతరం సీఐ సూర్య నాయక్, సీఐ ప్రవీణ్ కుమార్ లు డా.రమేష్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్ఎస్ ఆర్ క్లినిక్ కు సహకరిస్తున్న వారిని లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేసిన జడ్చర్లకు చెందిన శివలీల మొదటి బహుమతి రూ.50వేలు రెండవ బహుమతి గెలుపొందిన రవి కుమార్ కు రూ.35వేలు, 3వ బహుమతి గెలుపొందిన సుధాకర్ కు రూ.15వేలు డా.రమేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, కొల్లాపూర్ నియోజకవర్గ కౌన్సిపల్ కృష్ణమూర్తి, వనపర్తి ఆర్ఎంపీ డా.సురేష్, డప్పు స్వామి,తదితరులు పాల్గొన్నారు.


ఎమ్ఎస్ఆర్ ఫిజియోథెరపి 3వ వార్షికోత్సవానికి హాజరైన జడ్పీ చైర్మెన్


డా.రమేష్ ను శాలువాతో ఘనంగా సన్మానిస్తున్న సీఐ సూర్య నాయక్, సీఐ ప్రవీణ్ కుమార్

# యువత రక్తదానాన్ని ప్రొత్సహించాలి...

**-మున్సిపల్ కౌన్సిలర్ షేక్ ఏజాస్**

**కల్వకుర్తి, నవంబర్ 17, ప్రభాతవార్త:**ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలు నిలబెట్టడానికి రక్తం ఎంతో అవసరం. అందుకోసం యువత రక్తదానాన్ని ప్రొత్సహించాలని కల్వకుర్తి మున్సిపాలిటి 17వ వార్డు కౌన్సిలర్ షేక్ ఏజాస్ అన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటికి చెందిన మసూద్ అహ్మెద్‌కు గుండె సంబంధిత ఓపెన్ హార్ట్ సర్జరీకి అత్యవసరంగా రక్తం అవసరమవడంతో బాధితుడి కుటుంబ సభ్యుల ద్వారా విషయం తెలుసుకున్న మున్సిపల్ కౌన్సిలర్ షేక్ ఏజాస్, మైనార్టీ నాయకులు హసన్‌లు బుధవారం హైదరాబాద్‌లోని కేర్ ఆసుపత్రికి వెళ్లి బాధితుడికి రక్తం అందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ రక్తదానమే మహాదానమని, రక్తదానం పట్ల ఎవరు కూడాఅపోహాలు పెట్టుకోవద్ధన్నారు. ప్రాణాపాయ, ఆపద స్థితిలో ఉన్న వారికి రక్_దానం చేయడానికి యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేసిన మున్సిపల్ కౌన్సిలర్ షేక్ ఏజాస్, మైనార్టీ నాయకులు హసన్‌లకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


రక్తదానం చేస్తున్న కౌన్సిలర్ షేక్ ఏజాస్

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు...

**శ్రీరంగాపురం,నవంబర్ 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కంబలాపురం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం సర్పంచ్ మంజులరాజవర్ధన్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను దళారులను నమ్మి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలలో రైతుకు మద్దతు ధర లభిస్తుందని టీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు గౌడ్ నాయక్ మాట్లాడుతూ రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ కృష్ణయ్య, ఎంపీటీసీ మేకల ఎల్లస్వామి, తెరాస నాయకులు పెంటయ్య, బీజేపీ నాయకులు విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.


వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ మంజులరాజవర్ధన్ రెడ్డి

## లక్ష దీపోత్సవ కార్యక్రమానికి బంధోబస్తు ..

**నారాయణపేట ప్రతినిధి, నవంబర్ 17 ప్రభాతవార్త:** నేరేడుమాన్ గ్రామంలో శ్రీపంచమ సిద్ది లింగేశ్వర స్వామి మఠంలో తేదీ 21నాడు నిర్వహించు లక్ష దీపోత్సవ కార్యక్రమం సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించడానికి మక్తల్ సీఐ సీతయ్య, మాగనూర్ ఎస్సై నరేందర్ నెరెడ్లం గ్రామాన్ని సందర్శించారు. అనంతరం రాబోవు భక్తులకు సౌకర్యాల గురించి తదితర అంశాలను గురువుగారితో కలిసి చర్చించి మటమ్ పరిసరాలలో తిరిగి సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో మఠం పీఠాధిపతి పంచమ సిద్ధలింగస్వామిజీ, గ్రామ సర్పంచ్ అశోక్ గౌడ్, ఎంపీటీసీ ఎల్లారెడ్డి, ఇతర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


గురువు గారితో కలిసి నేరేడుగామ్ గ్రామాన్ని పరిశీలిస్తున్న సీఐ, ఎస్సై

## దేవరకద్ర మార్కెట్‌ధరలు

**దేవరకద్ర,నవంబరు17 ప్రభాతవార్త:**దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌యార్డుకు గురువారం 2176కింటాళ్ళ సోనాధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుక వచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.1939 ధర పలి కింది. అలాగే అతి తక్కువగా రూ.1629 ధర పలికింది. అలాగే 142 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయాని కి తీసుకవచ్చారు. అయితే కిం టాల్ హంస ధాన్యానికి అత్యదికంగా రూ.1850 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1550ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఊర్కొండ, నవంబర్ 17, ప్రభాతవార్త:**ఊర్కొండ మండలం తిమ్మన్నపల్లి గ్రామానికి చెందిన గుర్రంపల్లి అంజమ్మ ఇటీవల మృతి చెందినది. స్థానిక సర్పంచ్ సుదర్శన్ ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కబడ్డీ మరియు కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల జనార్ధన్‌రెడ్డిలు అంజమ్మ మృతికి సంతాపం తెలుపుతూ మానవతా ధృక్పథంతో రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని సమకూర్చారు. గురువారం మృతురాలి కుటుంబాన్ని సర్పంచ్ సుదర్శన్ పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించి మృతురాలి కుటుంబానికి అండగా నిలుస్తానని భరోసానిచ్చారు.

**FOR SALE**

★ 2 BHK HOMES FOR SALE AT MANJIRA HOMES, JADCHERLA. CALL: 9949621659, 8877000404.

(Ro.No.39372)

**పత్రికా ప్రకటన**

**మహబూబ్‌నగర్ మండలం మరియు జిల్లా ఎదిర రెవెన్యూవార్డు వద్ద సర్వే నెం.677లో భూమికి సంబంధించినది**

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియపర్చునది ఏమనగా, నా క్లయింట్లు 1) కర్నె రాములు అలియాస్ బోదరాములు తండ్రి కర్నె సర్వయ్య అలియాస్ సర్వడు, 2) కర్నె లక్ష్మయ్య అలియాస్ బోడ లక్ష్మయ్య తండ్రి కర్నె సర్వయ్య అలియాస్ సర్వడు, ఇద్దరి నివాసము ఎదిర, మహబూబ్‌నగర్ జిల్లా, ఎదిర శివారులో గల భూమి సర్వే నెం.677 విస్తీర్ణము 16-38 గుంటలు గల భూమిపై రక్షిత కౌలుదారులుగా హక్కులు కలిగియున్నారు. సదరు భూమి పట్టాదారులైన యం.డి.ఖాజా బషీరోద్దీన్ తండ్రి మహబూబ్ హుస్సేన్ మరియు మహ్మద్ ఖాజా మునీరుద్దీన్ తండ్రి మహబూబ్ హుస్సేన్ పట్టాదారులు కలిసి కొందరు రియల్ ఏస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై తప్పుడు రికార్డులను సృష్టించారు. మరియు రికార్డుల నుండి రక్షిత కౌలుదారుల పేరును అక్రమంగా తొలగింపజేసారు. మరియు నా క్లయింట్లకు (టెనెంట్‌దార్లకు) తెలియకుండ అట్టి భూమిలో వెంచర్‌ను చేసినారు. అట్టి విషయమును తెలుసుకొని జిల్లా కోర్టు మహబూబ్‌నగర్ నందు నా క్లయింట్లు దావా O.S.No.44/2021 ను వేసినారు. ప్రస్తుతము ఇట్టి కేసు కోర్టు నందు నడుస్తుంది. మరియు ఇట్టి భూమిపై ఖాజా బషీరోద్దీన్ మరియు పట్టాదార్లపై రూరల్ పి.యస్. మహబూబ్‌నగర్ నందు F.I.R.No. 672/2022 గా కేసు నమోదైయున్నది. కావున ఇట్టి భూమి సర్వే నెం.677 విస్తీర్ణము ఎ॥16-38 గుం॥ల భూమిని గాని, ఇట్టి భూమిపై చేసిన వెంచర్‌లోని ప్లాట్లు కొనుగోలు కాని, అమ్మడం గాని చేయరాదు. ఒకవేళ ఎవరైన కొనుగోలు చేసిన, అమ్మినచో అట్టిదానిని కొన్నవారు మరియు అమ్మినవారు శిక్షార్హులు కాగలరు. ఆ తరువాత ఉత్పన్నమయ్యే అన్నీ పర్యావసానాలకు వారే బాధ్యత వహించగలరు.

ఇట్లు
**(కె.కిషన్ రావు)** బి.యస్.సి., యల్.యల్.బి., హైకోర్టు అడ్వకేట్
ఇంటి నెం.8-7-89/283/1, ప్లాట్ నెం.53, శ్రీసాయి బాలాజీ కాంప్లెక్స్, చైతన్యనగర్ రోడ్డు, రోడ్డు నెం.1, బి.యన్.రెడ్డి, హైదరాబాద్-500079. సెల్ నెం.9346965835

## బాలల విద్య, వికాసానికి సహకరించాలి : చైల్డ్‌లైన్ అధికారి



**బషీరాబాద్, నవంబర్ 17, ప్రభాతవార్త:**
బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా గురువారం నాడు బాలల హక్కుల పరిరక్షణ కమిటీని మైల్వార్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామంలో బాల్య వివాహాలు, బాల కార్మికుల నిర్మూలనపై బాలల రక్షణ, సంరక్షణకు బాధ్యత వహిస్తూ బాలల విద్య, వికాసానికి సహకరించాలని సర్పంచ్‌ను, అంగన్వాడీ టీచర్లను, వార్డు సభ్యులను చైల్డ్‌లైన్ అధికారులు కోరారు. 18సంవత్సరాలలోపు వయసున్న బాలికలందరూ 1098,100,181 నంబర్లను గుర్తుంచుకోవాలన్నారు. ఆపదలో ఉన్న వారు సమస్యల నుండి విముక్తికి ఈ నంబర్లపై ఫోన్ చేయాలని కోరారు. సమస్యల్లో ఉన్న బాలికలకు ఎప్పుడూ అధికారులు తోడుంటామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సీమ సుల్తానా, ఐ.సి.డి.ఎస్ అధికారి జయశ్రీ, చైల్డ్‌లైన్ అధికారి హన్మంత్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు కావేరి, కమలాబాయి, ఆశవర్కర్లు శిరీష, మంజుల, పాఠశాల ఉపాధ్యాయులు కవి కుమార్, రాఘవేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నర్సింహ గౌడ్ విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## బిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వెంకట్‌కు సన్మానం



**చౌడాపూర్ నవంబర్17, ప్రభాతవార్త :**
తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపల్ వెంకట్‌ను బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మొగిలిగిద్ద ప్రసాద్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో సన్మానించారు. ఈ సందర్భంగా బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గాదె వెంకట్ మాట్లాడుతూ... అంబేద్కర్ జాతీయ అవార్డు పొందిన మందిపాల్ వెంకట్‌ను అభినందిస్తూ సమాజసేవలో, రాజకీయ రంగంలో ఎనలేని సేవలు అందించాలని బహుజనులకు ఆదర్శంగా నిలవాలని వెంకట్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షుడు బోరెల్లి నరేష్, బిఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు శ్రీశైలం, జోగు నరేందర్, జనసేన విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు బైరపోగు సాంబశివుడు, ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు పిహెచ్‌డి రీసెర్చ్ స్కాలర్ స్వరాజ్, బిఎస్‌పి రాష్ట్ర నాయకులు వెంకట్, ఓయు విద్యార్థి నాయకులు శ్రీకాంత్, విష్ణు, శ్రీశైలం, రమేష్, రవి, పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యుడిని నియమంచడం గర్వించదగ్గ విషయం

-సర్పంచ్ లక్కం ఆంజనేయులు



పూడూరు మండలం మంచన్‌పల్లి గ్రామం ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్య సిబ్బంధిని అభినందిస్తున్న సర్పంచ్ ఆంజనేయులు తదితరులు

**పూడూరు, నవంబర్ 17, ప్రభాతవార్త :**
మారుమూల గ్రామానికి ప్రభుత్వ వైద్యుడిని నియమంచడం గర్వించదగ్గ విషయమని సర్పంచ్ లక్కం ఆంజనేయులు పేర్కొన్నారు. గురువారం పూడూరు మండలం పరిధిలోని మంచన్‌పల్లి గ్రామ ఆరోగ్య ఉప కేంద్రంలో బస్తీ దవాఖానా పథకం క్రింద నియమించిన వైద్యులు విక్రమ్ విధుల్లో చేరారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపట్ల ప్రత్యేక దృష్టిసారించి పల్లెపల్లెకు వైద్యులను అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవడం మంచి పరిణామం అన్నారు. ప్రస్తుతం గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రానికి సొంత భవనంలేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నందున స్థానిక ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి చొరవతో రూ.22 లక్షల నిధులతో నూతనంగా భవనం మంజూరీ అయ్యిందని, త్వరలో నిర్మాణపు పనులుకూడా ప్రారభమవుతాయని వివరించారు. గ్రామనికి నూతన భవనం మంజూరితోపాటు వైద్యడిని కేటాయించేందుకు చొరవ చూపిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లక్కం సత్యనారాయణ, రిటైర్డ్ ఉపాధ్యాయుడు వీరన్న, పలువురు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఎమ్మెల్యేపై విమర్శలు

-తమ ఉనికి కోసమే ప్రెస్‌మీట్‌లు : మడిగె శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు.

**బొంరాస్‌పేట్, నవంబర్17, ప్రభాతవార్త :** కొడంగల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలలో తమ ఉనికి కోసమే ప్రెస్‌మీట్‌లు పెట్టి ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిపై అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు మడిగె శ్రీనివాస్ అన్నారు. కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధి గురించి ఆలోచించని నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ప్రతిపక్ష పార్టీలో ఉండి ఆర్‌టీఐ చట్టం కింద కేసులు వేసి బ్లాక్ మెయిల్‌ల ద్వార డబ్బులు సంపాదించడం మీనాయకుడి పని అన్నారు. కొడంగల్‌ను అభివృద్ధి పనులతో ముందుకు తీసుకుపోతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డినివిమర్శించే స్థాయి మీకు ఎక్కడిదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మైనార్టీ అధ్యక్షులు జవిద్, మాజీ అధ్యక్షులు, నరిసింహులు గౌడ్, వాజీద్‌మియా, మేకల రాజు, హన్మంతు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింది నుంచి దాటుతూ యువకుడికి గాయాలు

**వికారాబాద్, నవంబర్ 17, ప్రభాతవార్త:**
ఆగి ఉన్న గూడ్స్ రైలు కింద నుండి దాటే ప్రయత్నం చేస్తుండగా ఓ యువకుడికి కాలు విరిగి తీవ్ర గాయాలైన సంఘటన వికారాబాద్ రైల్వే పోలీ స్స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్నెపల్లికి చెందిన సయ్యద్‌పాషా(28) వికారాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో గూడ్స్ రైలు కింద నుంచి దాటే క్రమంలో ఒక్క సారిగా గూడ్స్ రైలు కదలింది. దీంతో సయ్యద్‌పాష కాలు విరిగి తీవ్రంగా గాయాలపాలయ్యారు. ఇది గమనించిన రైలు గార్డ్ అప్పుడే సడన్‌గా రైలు ఆపివేశారు. జి.ఆర్.పి పోలీసులు రైలు కింది నుంచి సయ్యద్‌పాషాను బయటికి తీసి చికిత్స నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం యువకుడి ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని వైద్యులు తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడమే ప్రధాన లక్ష్యం

-రూ.1కోటి60లక్షలతో పెద్దచెర్వు మరమ్మతు పనులకు శ్రీకారం
-రూ.96.50లక్షలతో ఆసుపత్రి మార్చరి భవన నిర్మాణానికి శంకుస్థాపన
-వరి కొనుగోలు కేంద్రం ప్రారంభంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో మార్చరి గది భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**కొడంగల్, నవంబర్ 17ప్రభాతవార్త**
అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని, అందులో భాగంగా కొడంగల్‌ను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు యుద్ద ప్రాతిపదికన నిధుల మంజూరీతో పనులకు శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం కొడంగల్ వ్యవసాయ మార్కెట్‌యార్డుతో పాటు మండల పరిధిలోని పెద్దనందిగామ గ్రామంలో పీఏసీఎస్ అద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రూ.95.60లక్షల వ్యయంతో నిర్మించనున్న మార్చరి భవన నిర్మాణానికి శంకుస్దాన చేసి ఆసుపత్రిలో జనరేటర్‌ను ప్రారంబించారు. అలాగే రూ.1కోటి60లక్షల వ్యయంతో పెద్ద చెర్వు మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టారు. అంతకుముందు మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా రైతుల పక్షపాతిగా ఓ రైతుబిడ్డగా రైతుల కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్ రైతాంగాన్ని ఆదుకునేందుకు అనేక పథకాలను అమలు చేస్తున్నాడని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణాలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అంతేగాక రైతుభీమా, రైతుబంధు తదితర పథకాలను అందించడంతో పాటు రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తు ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం విక్రయంలో మద్యదళారులను ఆశ్రయించి మోసపోరాదనే ఉద్దేశ్యంతో కేంద్రం సహకరించకున్నా రాష్ట్ర ప్రభుత్వమే ప్రతి గింజను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే రైతులు వరి ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. కొడంగల్ మండలంలో పెద్దచెర్వుకు మరమ్మత్తులు లేకపోవడంతో నీరు వృధాగా పోతుండడంతో రైతులకు ఇబ్బందులు తలెత్తేవని, ఇందుకుగాను చెర్వు మరమ్మతు పనులకు రూ.1కోటి 60లక్షల మంజూరీతో పనులు ప్రారంబించినట్లు తెలిపారు. మరోపక్క వైద్య రంగానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత కల్పిస్తున్నదని అందులో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చరి గది లేక పోవడంతో పోస్టుమార్టంకు అనేక ఇబ్బందులు తలెత్తేవని, ఇందుకుగాను రూ.95.60లక్షల వ్యయంతో మార్చరి గది నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. త్వరలోనే మార్చరి గది నిర్మాణంతో పాటు డయాల్సిస్ చికిత్సలు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి, వైస్ చెర్మేన్ ఉషారాజేందర్, కౌన్సిలర్లు మధుసుదన్‌యాదవ్, రమేష్, వెంకట్‌రెడ్డి, శంకర్‌నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చెర్మేన్ భీములు, పీఏసీఎస్ అద్యక్షులు కట్కం శివకుమార్ గుప్త, విష్ణువర్దన్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు దామోదర్‌రెడ్డి, సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి, శంకర్‌నాయక్, సాయిలు, సయ్యద్ అంజద్, టీఆర్ ఎస్ నాయకులు కేవీ.రాజేందర్, టీటీ.రాముసాయక్, గోడల రాంరెడ్డి, నరోత్తంరెడ్డి, నవాజోద్దిన్, రమేష్ బాబు, మురారి వశిష్టలతో పాటు వ్యయసాయాధికారి బాలాజీ ప్రసాద్, మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ అధికారు లు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేని ప్రయాణం - యమలోకానికి సోపానం !

- ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
-తాండూరు పట్టణ సిఐ రాజేందర్‌రెడ్డి





ద్విచక్ర వాహన దారునికి అవగాహన కల్పిస్తున్న పోలీసులు.

**తాండూరు, నవంబరు 17, ప్రభాతవార్త:**
హెల్మెట్ లేని ప్రయాణం – యమలోకానికి సోపానంగా మారుతుందని, వాహన దారులు హెల్మెట్ ధరించి.. ప్రాణాలను నిలబెట్టుకోవాలని తాండూరు పట్టణ సిఐ రాజేందర్‌రెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. గురువారం పట్టణ పోలీసు శాఖ ఆద్వర్యంలో చైతన్య స్కూల్ విద్యాలతో కలిసి ట్రాఫిక్ నిబంధనలపై విన్నూతన ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ప్లె కార్డులను ప్రదర్శిస్తూ వాహనదారులను చైతన్య పరిచారు. హెల్మెట్ ధరించని వాహనదారులను ఆపి వారికి గులాబి పువ్వు ఇవ్వడంతో పాటు ట్రాఫిక్ నియమాలు పాటించకుంటే జరిగే అనర్థాలను వివరించారు. ఈ సందర్బంగా సిఐ రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రమాదాలను అరికట్టి విలువైన ప్రాణాలను కాపాడుకుందామని అన్నారు. వాహనాల వేగం, ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన లేకపోవడం వల్ల అనునిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మానవ తప్పిదాల వల్లనే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, దాని వల్ల విలువైన ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని అన్నారు. అదేవిదంగా మద్యం సేవించి వాహనాలను నడిపించరాదని స్పష్టం చేశారు. దానివల్ల వేగ నియంత్రణ సాధ్యం కాదని, ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. 18 ఏళ్ల లోపు వారికి వాహనాలను ఇవ్వరాదని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగివున్న వారే వాహనాలను నడిపించాలని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడరాదని సూచించారు. దానివల్ల ఏకాగ్రత దెబ్బ తింటుందన్నారు. వాహనాలను మితిమీరిన వేగంతో నడుపరాదని తెలిపారు. కారు డ్రైవింగ్‌లో సీట్ బెల్ట్ తప్పక ధరించాలని సూచించారు. ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని, ప్రమాదాల నివారణకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐలు వేణుగోపాల్, పోలీసు సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేద బడుగు వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ధ్యేయం

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ వీర్లపల్లి శంకర్



పార్టీ జెండా ఎగరవేస్తున్న వీర్లపల్లి శంకర్.

**కొందుర్గు, నవంబర్ 17, (ప్రభాతవార్త) :**
పేద బడుగు వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని ఆ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గం ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం నాడు ఆయన మండల పరిధిలోని ఉమ్మెంత్యాల, లాలాపేట్ గ్రామాలల్లో ఆయన పార్టీ జెండాలను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ప్రజాసమస్యలపై పోరాడుతూ ప్రజల పక్షాన నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని పిలుపునిచ్చారు. లాలాపేట్ వెళ్లే దారిలో గల వాగులో నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే వంతెన నిర్మించాలని డిమాండ్ చేశారు.

**భారీగా చేరికలు...** వివిధ పార్టీలకు చెందిన యువకులు పార్టీలో చేరేందుకు రాగా వీర్లపల్లి శంకర్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు రాయికంటి కృష్ణారెడ్డి, జితేందర్‌రెడ్డి, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, అంజిరెడ్డి, బోరిగ నరేందర్, పుర్ర రమేష్, మల్లేష్‌గౌడ్, గూడిపు వజ్రమ్మ, గోవర్ధన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డిపై అనుచిత వాఖ్యలు చేస్తే సహించేది లేదు

-కొడంగల్ అభివృద్ధి పనులపై శ్వేతపత్రం విడుదల చేయాలి
-ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డికి కాంగ్రెస్ నాయకుల సవాల్



విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**కొడంగల్, నవంబర్ 17ప్రభాతవార్త**
పీసీసీ అధ్యక్షులు ఎంపీ.రేవంత్‌రెడ్డిపై అనుచిత వాఖ్యలు చేస్తే సహించేది లేదని, రెచ్చగొట్టే మాటలు మానుకొని స్దాయి తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. గురువారం కొడంగల్ పట్టణంలోని రేవంత్‌రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పీసీసీ సభ్యుడు ఎండి.యుసుఫ్, నాయకులు ఆనంద్‌రెడ్డి, కొడంగల్ నయ్యూం, కౌన్సిలర్ శంకర్‌నాయక్‌లు మాట్లాడుతు రేవంత్‌రెడ్డి, ఆయన సోదరుడు తిరుపతిరెడ్డిలపై ఎమ్మెల్యే చేసిన వాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు ఘాటుగా స్పందించారు. పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో నీకు పోలిక.. రాహుల్‌గాంధీ గురించా నీవు మాట్లాడేది అంటూ ఎమ్మెల్యే వాఖ్యలు దగజారుడు తనానికి నిదర్శనమన్నారు. ప్రజలచే ఎన్నుకోబడిన నీవు రాజకీయంగా హుందాతనంగా మాట్లాడాలి తప్ప వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి కేవలం రేవంత్‌రెడ్డి హయంలోనే జరిగింది తప్ప గత 4 ఏళ్ళలో నీవు చేసిన అభివృద్ధి ఏమిలేదని విమర్శించారు. గతంలో రేవంత్‌రెడ్డి మంజూరి చేయించిన పనులకు రంగులు వేయించడం, టెంకాయలు కొట్టడం తప్ప ఆయన చేసిందేమి లేదన్నారు. ఎమ్మెల్యే స్థాయికి తగ్గ పనులు చేయడం చేతగాక వార్డు మెంబర్ చేసే పనులు వరి కొనుగోలు కేంద్రాలు, కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులు, పట్టా పాసు పుస్తకాలు అందించడమే అభివృద్ధి అని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేపట్టాన్నారు. ఎమ్మెల్యేగా 4 ఏళ్ళ కాలంలో ల్యాండ్, స్యాండ్ మాఫియాలా కలెక్షన్‌ల యావ తప్ప అభివృద్ధిపై ఏనాడు దృష్టి సారించలేదన్నారు. కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధిపై మంజూరి చేయించిన నిధులపై దమ్ముంటే ఎమ్మెల్యే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా వ్యక్తిగత ఆరోపణలు మానుకొని రానున్న ఏడాది కాలంలో అభివృద్ధిపై దృష్టి సారించాలని లేకుంటే రాను న్న ఎన్నికల్లో ప్రజలు తరిమికొట్టడం ఖాయమన్నారు. సమావేశంలో నాయకులు ఆసీఫ్‌ఖాన్, యాదిరెడ్డి, నాగిరెడ్డి, తార్యానాయక్, గోపాల్‌నాయక్ పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి నిరంతరం కృషి

-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**తలకొండపల్లి నవంబర్17, ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండలంలోని జూలపల్లి, సుక్కగుట్ట తండా గ్రామాలలో గ్రామస్తులు ఆహ్వానం మేరకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల కొరిక మేరకు జులపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయం ఆవరణలో ధ్వజ స్తంభం ఏర్పాటు చేస్తామని, అంబేద్కర్ విగ్రహం, గ్రిల్స్ ఏర్పాటు చేయిస్తానని ,నరసింహ స్వామి దేవాలయ నిర్మాణానికి లక్ష రూపాయలు ,మిగతా గ్రామదేవతలు ఎల్లమ్మ, మైసమ్మ ,వీరభద్ర ,పోచమ్మ గుడుల నిర్మాణానికి 50వేల చొప్పున ఇస్తానని మరియు యువకులకు క్రికెట్, వాలీబాల్ కిట్స్ అందజేయడం జరిగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలివేలమ్మ, యువ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ భాషమోని తిరుపతయ్య, మాదాయపల్లి సర్పంచ్ రామస్వామి, రాంపూర్ సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి, వీరన్నపల్లి సర్పంచ్ లింగం గౌడ్, గౌరిపల్లి సర్పంచ్ నరేందర్ గౌడ్, వార్డు సభ్యులు జంగయ్య, నాగయ్య, అనిల్ కుమార్, పాండు మన్యం గ్రామ పెద్దలు, గోపాల్ శేఖర్ రెడ్డి, యాదగిరి రెడ్డి, రిటైర్డ్ ఎఎస్ఐ లక్ష్మిజీ, ఫౌండేషన్ సభ్యులు, పాల్గొన్నారు.

# పంటల పట్ల అవగాహన కల్పిస్తే అధిక లాభాలు వచ్చే అవకాశం

-ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప సభాపతి కొప్పుల హరీశ్వర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయశాఖ అధికారి గోపాల్



పత్తి పంటను పరిశీలిస్తున్న మాజీ ఉప సభాపతి కొప్పుల హరీశ్వర్‌రెడ్డి తదితరులు

**పూడూరు, నవంబర్ 17, ప్రభాతవార్త :**
రైతు కష్టజీవి, వారికి పంటలపట్ల అవగాహన కల్పిస్తే అధిక లాభాలు వచ్చే అవకాశం ఉంటుందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప సభాపతి కొప్పుల హరీశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పూడూరు గ్రామ సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో రాసి సీడ్స్ పత్తి విత్తనాల కంపెనీవారు రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని ప్రసంగించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చే విధంగా రైతులు పంటలను పండించేందుకు ఆదునిక పద్దతులను అవలంభించాలన్నారు. ప్రభుత్వం కూడా పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, గతంలో తాను రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించాలని సిఎంకు సూచించానని వివరించారు. గత కొన్నాళ్లుగా రైతు ఆత్మహత్యలు తగ్గాయన్నారు. రైతే లేకుంటే తిండి గింజలుకూడా దొరికే అవకాశం లేదన్నారు. జిల్లా వ్యవసాయాధికారి గోపాల్ మాట్లాడుతూ మొక్కకు, మొక్కకు మధ్య దూరాన్ని తగ్గిస్తేఎకరం విస్తీర్ణంలో సాధారణంగా ఉండే పత్తి మొక్కలకంటే ఎక్కువ మొక్కలను నాటడం జరుగుతుందని వివరించారు. రాసిసీడ్స్ బిజినెస్ డెవెలప్‌మెంట్ మేనేజర్ నవీన్‌కుమార్‌గౌడ్, ప్రతినిధి సూర్యప్రకాష్‌రెడ్డిలు మాట్లాడుతూ రాసి 665 విత్తనాలు విత్తడంవల్ల ఎకరానికి సాధారణంగా వచ్చే పత్తిపంటకన్న అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉందని వివరించారు. తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ మొక్కలు, తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడినిచ్చే ఈపద్దతిని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలనా సూచించారు. కార్యక్రమంలో ఏడిఏ లక్ష్మీ, ఎఇఓ రాంబాబు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి, పెద్ద ఉమ్మెంతాల్ సర్పంచ్ శ్రీనివాస్‌గుప్తా, మాజీ ఎంపిటిసి బాసిద్, నాయకులు ఇబ్రాహీం, శివ కుమార్, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

- ఫరూఖ్‌నగర్ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి
-వరి కొనుగోలు పై వ్యవసాయాధికారులతో సమీక్ష సమావేశం



వ్యవసాయాధికారులతో మాట్లాడుతున్న జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి

**షాద్‌నగర్, నవంబర్ 17, (ప్రభాతవార్త) :**
ఈ సీజన్‌లో వరి కోనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఫరూఖ్‌నగర్ జడ్పీటీసీ వెంకట్ రాంరెడ్డి ఫరూఖ్‌నగర్ మండల వ్యవసాయాధికారులకు సూచించారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండల వ్యవసాయాధికారి నిశాంత్‌కుమార్, అధికారులతో మండల జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి మాట్లాడుతూ... ఈ సీజన్‌ల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు సజావుగా సాగించాలని, ఎప్పటికప్పుడు పర్యావేక్షిస్తుండాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా గన్ని సంచుల విషయంలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. అనంతరం వ్యవసాయాధికారి నిషాంత్‌కుమార్‌కు ఈ వానాకాలం పంటల వివరాలను జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డికి వివరించారు. ఈ వానాకాలంలో వరి 13,016 ఎకరాలు సాగు అయ్యిందని, దీనికి గాను 32490 మెట్రిక్ టన్నుల వడ్లు దిగుబడి రావడం జరుగుతుందని అన్నారు. దీనిలో 60 శాతం అమ్ముకోవడం, 40 శాతం తినడానికి గాను ఇతర అవసరాలకు వినియోగించుకోవడం జరుగుతుందని అంచనా వేశారు. అదేవిధంగా ఈ సీజన్‌లో వరి క్వింటాల్‌కు ఏ గ్రేడ్ రకానికి రూ.2060, బీ గ్రేడ్ రకానికి 2040 చొప్పున ప్రభుత్వం మద్దతు ధర కల్పించిందని అన్నారు. అదేవిధంగా తేమ శాతం 17 శాతానికి తక్కువగా ఉన్న ధాన్యాన్ని మాత్రమే మార్కెట్‌కు తీసుకురావాలని వ్యవసాయాధికారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక

-ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు పి.అంజయ్య



**తలకొండపల్లి నవంబర్17, ప్రభాతవార్త :** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీలకు సంబంధించి మండల సదస్సును ప్రజాసంఘాల నాయకులు గుమ్మడి కురుమయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఇట్టి సదస్సుకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి.అంజయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పాత పద్ధతిలోనే శ్రమశక్తి సంఘాలను నిర్వహించాలని పని వద్ద సౌకర్యాలు కల్పించాలని, కూలీరేటు 600 పెంటాలని తెలిపారు. మరియు పని వద్ద కూలీలకు ఉదయం సాయంత్రం రెండు దఫాలుగా ఫోటోలు తీసే విధానాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సు అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం మండల నూతన కమిటీని 16మందితో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడుగా ఏ.రజిత, కార్యదర్శి వి.శంకర్, ఉపాధ్యక్షుడిగా జంగయ్య ,వెంకటేష్, రవీందర్, వెంకటయ్య, సహాయ కార్యదర్శులుగా శివ, రమాదేవి, జంగయ్య, శీను, మండల కమిటీ సభ్యులుగా శేఖర్, మమద, నవీన్, ప్రవీణ్, యాదమ్మ, వెంకటయ్యలను ఎన్నుకోవడం జరిగింది.

## మార్షల్ ఆర్ట్స్‌లో ఉత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థి

**కొత్తూర్, నవంబర్ 17, ప్రభాతవార్త :**
నవహిందూ గర్ల్స్ స్కూల్ ఆడిటోరియం కరోల్ బాగ్ న్యూఢిల్లీలో జరిగిన 5వ జాతీయ సావట్(ఫ్రెంచ్ బాక్సింగ్) చాంపియన్‌షిప్‌లో ఈనెల 12,13 వ తేదీల్లో జరిగిన ఫ్రెంచ్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో కొత్తూర్ పురపాలికలోని జడ్పీహెచ్ఎస్ కొత్తూర్ పాఠశాల విద్యార్థి అను సుమన్ రాజుగుప్తా 6వ తరగతి ఇంగ్లీష్ మీడియం చదువుతున్న విద్యార్థి బంగారు పతకం సాధించడం జరిగింది. బతుకమ్మ సాధించిన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.భాగ్యమ్మ, వ్యాయమా ఉపాధ్యాయులు విజయ్ సాగర్, పాఠశాల బృందం విద్యార్థికి బహుమతులు అందించి ఆశీర్వాదించి ప్రోత్సహించడం జరిగింది. అదేవిధంగా మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ హాజీని శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.



మార్షల్ ఆర్ట్స్‌లో ఉత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థిని సన్మానించిన ప్రధానోపాధ్యాయురాలు